# నేటి ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | శనివారం | 19 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 47 | పేజీలు : 8 | వెల : 4/-




రెజ్లింగ్‌లో భారత్‌కు స్వర్ణం!

8 లో..


## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

**9100900918**
**9100900931**


# రాసిపెట్టుకో..

## మరో పదేళ్లు మాదే అధికారం



- పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా
- రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణ అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

**కొల్హాపూర్- నేటి ప్రభాత సూర్య :**

పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్

మిగతా 2వ పేజీలో..

## ఉమ్మడి ఎపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ

- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కెసిఆర్ పదేళ్ల పాలనపై సిఎం రేవంత్ ఘాటు విమర్శలు

3 లో..

# బిసి సిఎంను చేసే దమ్ముందా

- అలా చేస్తే.. నేనూ రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ సవాల్



**మెదక్- నేటి ప్రభాత సూర్య :**

బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ మతప్రాధాన్యత

మిగతా 2వ పేజీలో..

# పక్కా లెక్కతోనే వేటు

- రాజాసింగ్ స్థానంలో మాధవీ లత?
- ఆయన ఎమ్మెల్యే పదవిపై వేటుకు బీజేపీ యోచన
- అసమ్మతి స్వరాలకు చెక్
- బీజేపీ వ్యూహాత్మక అడుగులు
- అధికారంలోకి రావాలంటే ఈ మాత్రం చేయాల్సిందే?
- హైకమండ్ కన్నసన్నల్లోనే వ్యూహమంతా



**(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)**

ఏ రాష్ట్రంలోనైనా పార్టీ బలపడాలంటే పార్టీలో సమిష్టి ఐక్యత అవసరం. బీజేపీకి పాలిత రాష్ట్రాలలో ఇది పక్కాగా అమలవుతోంది. తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టాలని భావిస్తున్న బీజేపీ ఇక్కడ కూడా అదే పాలసీ అమలు చేయాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే మూడు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికైన రాజాసింగ్ విషయంలో కాస్త కఠిన నిర్ణయం తీసుకొన్నట్లు సమాచారం. రాజాసింగ్ వ్యవహారంలో కఠిన నిర్ణయం తీసుకోవడమే కాదు వీటికి ముందు ఆయనకు ప్రత్యామ్నాయం నాయకత్వంపై బీజేపీ అధినాయకత్వం నజర్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇలా ప్రత్యామ్నయ నాయకత్వం ఏర్పాటు చేసుకొని పక్కా లెక్కతోనే రాజాసింగ్ పై చర్యలుకు బీజేపీ అధినాయకత్వం దిగినట్లు సమాచారం. ఇదిలావుంటే బీజేపీకి రాజీనామా చేసిన రాజాసింగ్ నెక్స్ట్ స్టెప్ ఏంటి అన్న చర్చ సాగుతుండగానే బీజేపీ అధినాయకత్వం గోషామహల్ లో ప్రత్యామ్నాయ

మిగతా 3వ పేజీలో..



## మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

మూడు పబ్బులపై ఈగిల్ టీమ్ కేసు

2 లో..



## ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

3 లో..

## జలవివాదాలపై బిఆర్ఎస్ విషం

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి

2 లో..



## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

**ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన**

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు.



3 లో..

## ఫామ్ హౌజ్‌లో శిశుపాలుడు

- దుబాయ్‌లో కేదార్‌నాథ్‌తో ఉన్న సంబంధం ఏమిటో
- నీటి పంపకాలపైచర్చ జరిగితే ఎందుకీ విమర్శలు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల

3 లో..



# ఒక్క కేసులోనూ ఆధారం లేదు

- లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు



**ఖమ్మం- నేటి ప్రభాత సూర్య :**

తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన

మిగతా 2వ పేజీలో..

# కేసీఆర్‌ది ఫాం హౌజ్ పరిపాలన

- రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన
- రెండు రాష్ట్రాల సిఎంలు మాట్లాడుకోవద్దా
- కెటిఆర్,హరీష్ రావుల తీరుపై జగ్గారెడ్డి ఫైర్



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

కేసీఆర్‌ది ఫాంహౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ కెటిఆర్,హరీష్‌రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్‌లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్‌లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని, తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో

మిగతా 2వ పేజీలో..



## హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్

2 లో..



## దేవాదులపై రాజకీయ రగడ

- నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని
- మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర

3 లో..



## సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** మాసబ్ ట్యాంక్ సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్ప ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి. హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు.

## మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

**మూడు పబ్బసులపై ఈగిల్ టీమ్ కేసు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో పబ్ యజమానులకు చుక్కెదురైంది. ఈగల్ టీమ్ మూడు పబ్బుల యజమానులపైన కేసులు నమోదు చేసింది. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమాలతో సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. మూడు పబ్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీం గుర్తించింది. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రత్యేక ఏర్పాటు- చేసినట్లు బట్టబయలైంది. దీంతో వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానుల పైన కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేరొన్నాడు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టి ఎఫ్ఐఆర్ నమోదైంది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ని కొట్టివేయాలని పబ్ యజమానులు హైకోర్టుకు వెళ్లారు. ఈ అభ్యర్థనను కోర్టు కొట్టివేసింది..

## ఒక్క కేసులోనూ ఆధారం లేదు

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్య మంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయట పెడతా అని అన్నారు.రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని..చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబా బును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## కేసీఆర్‌ది ఫాం హౌజ్ పరిపాలన

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయేసరికి షాక్‌లో ఉన్నారంటూ సె-టైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీ-ఆర్‌కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే డైరెక్ట్ తొక్కుతాం. పోలీసులను అడ్డు పెట్టుకోవాల్సిన అవసరం మాకేంటి? అని ప్రశ్నించారు.

## ఔటర్‌పై లారీని ఢీకొన్న కారు

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారు జామున లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు చనిపోయారు. మృతులను మాలోత్ చందులాల్ (29), గుగులోత్ జనార్దన్ (50), కావలి బాలరాజు (40), జాడ కృష్ణ, దాసరి భాస్కరరావుగా గుర్తించారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్ అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు.

## రాసిపెట్టుకో..

మొదటిపేజీ తరువాయి..

ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు



ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

## బిసి సిఎంను చేసే దమ్ముందా

మొదటిపేజీ తరువాయి..

రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోదీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి

**జనగామ- నేటి ప్రభాత సూర్య :**



జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జల వివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొ చ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగని వ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన-ల్గ÷టెందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు- చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కెసిఆర్

**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :**

వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గతప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామన్నారు. హైదరా బాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్ పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం



ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు.. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు.



## ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

**నాగార్జునసాగర్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని భట్టి విక్రమార్క అన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

### ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన

**రాయ్‌పూర్- నేటి ప్రభాత సూర్య :** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు- చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పులు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడించారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.



## దేవాదులపై రాజకీయ రగడ

- నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని
- మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర

**జనగామ- నేటి ప్రభాత సూర్య :** దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పుకొచ్చారు. కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది. దేవాదుల నీటి విడుదలపై గురువారం అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశం అయ్యారు. నీటిని విడుదల చేయాలని అధికారులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలోనే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాదయాత్ర చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకో వాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజె క్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావాలనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబ ట్టారు. శుక్రవారం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో బిఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు మానుకో వాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశాన్నిఅనవసరంగా తెరపైకి తీసు కొచ్చారని దుయ్యబట్టారు. వెనకబడిన ప్రాంతా లకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తెలుగు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై చర్చించడం శుభ పరిణామమని అన్నారు.

# ఉమ్మడి ఎపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ

- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
- కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కెసిఆర్ పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



**కొల్లాపూర్- నేటి ప్రభాత సూర్య :**

తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు.
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఫామ్ హౌజ్‌లో శిశుపాలుడు

- దుబాయ్‌లో కేదార్‌నాథ్‌తో ఉన్న సంబంధం ఏమిటో
- నీటి పంపకాలపైచర్చ జరిగితే ఎందుకీ విమర్శలు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బకు కుదేలై మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత దోచుకుంటామని కలలు గన్న కేసీఆర్ కుటుంబం ఆలోచనలను ప్రజలు ముందే గ్రహించి.. వారిని ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చామల మాట్లాడారు.కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయినట్లు తేలింది. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించిందెవరు? సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముందని అన్నారు. గతంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీ నడిపారు. గతంలో జీవోలపై మంత్రులకే తెలియకుండా చేశారు. ఇప్పుడు రచ్చ, చర్చ అని ఆరోపణలు చేస్తున్నారు. కేంద్ర జలశక్తి శాఖ ఇరురాష్ట్రాల సీఎంలను ఢిల్లీకి పిలిపించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చించేందుకే వారిని రప్పించినట్లు- ప్రెస్‌నోట్‌కూడా విడుదల చేసింది. దానిని పక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించారంటూ బిఆర్ఎస్ నేతలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఊదరగొట్టారు. ఇలా చేయడం సరికాదని చామల పేర్కొన్నారు. ఈ మేరకు దుష్ప్రచారం చేయడాన్ని కేటీఆర్‌పై ఎంపీ



చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేండ్లు అబద్దాలు ఆడిన శిశు పాలుడు పామ్ హౌస్ లో పడుకుండు.. కేటీఆర్ రెండు వేసుకొని ఖమ్మం పోయినట్లు ఉండు అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరగా ఐదేండ్లు పూర్తి కావాలని కేటీఆర్ తహతహలాడుతుందని , రేవంత్ రెడ్డి లీకు వీరుడా.. గ్రీకు వీరుడా.. అనేది ఫామ్ హౌస్ కు పోయి మీ నాయనను అడుగు చెప్తడు అని ఆయన వ్యాఖ్యానించారు. వైట్ ఛాలెంజ్ చేసి వెంట్రుకలు, కిడ్నీ, లివర్ ఇస్తా అని ఇచ్చి ఉంటే ఈ డౌట్ వచ్చేది కాదని, కేదార్ తో హైలైట్ పబ్ పెట్టించింది ఎవరు అని అన్నారు. అంతేకాకుండా.. ప్రగతి భవన్ లో ఉండి ప్రగతి లేని పాలన చేశారని, కనీసం మంత్రులకు చెప్పకుండా జీవోలు విడుదల చేశారన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. బనకచర్ల మీద చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పిండని కేటిఆర్ అంటుండని, రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల మీద చర్చ అని కేంద్ర జలశక్తి లేక విడుదల చేసిందన్నారు. మీ అయ్య లెక్క అపెక్స్ మీటింగ్ కు పోకుండా తప్పించుకోలేదని, వ్యాపారం కోసం దోచుకుందామని ఫోన్ ట్యాప్ చేసిండు అనుకున్నా అని, సొంత చెల్లె ఫోన్ కూడా ట్యాప్ చేసిన దుర్మార్గుడు కేటీఆర్ అని ఆయన మండిపడ్డారు. లోకల్ బాడీ ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పాస్ అయినా కాకున్నా బీసీలకు 42శాతం ఇస్తా అని చెప్పగలవా?దమ్ముందా కేటీఆర్ నీకు? అని ఆయన సవాల్ విసిరారు.

## పిడుగుపాటుకు కొడుకు మృతి

### ఎగిరి అవతల పడ్డ తండ్రి

**జయశంకర్ భూపాలపల్లి- నేటి ప్రభాత సూర్య :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో పిడుగుపడి యువకుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లారం గ్రామంలో మొగిలయ్య, సునీత అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నాగరాజు డిప్లొమా పూర్తి చేసి ఇంటి వద్ద తండ్రికి పొలం పనులకు సహాయం చేసేవాడు. బోరు మోటర్‌ను వెలికి తీసేందుకు తండ్రితో కలిసి నాగరాజు మానేరు నదిలోకి వెళ్లాడు. బోరులోని మోటార్‌ను బయటకు తీస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుంది. భారీ శబ్దంతో నాగరాజుపై పిడుగు పడడంతో అతడు ఘటనా స్థలంలో మృతి చెందాడు. తండ్రి మొగిలయ్య ఎగిరి రెండు మీటర్ల దూరంలో పడ్డాడు. ఈ ప్రమాదంలో మొగిలయ్య కాలుకు గాయాలయ్యాయి. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# పక్కా లెక్కతోనే వేటు

మొదటిపేజీ తరువాయి..

నాయకత్వం ఎంపిక చేయబోతోంది. ఇదిలావుంటే తెలంగాణ పైన బీజేపీ నాయకత్వం స్పెషల్ ఫోకస్ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణా మాలను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేస్తోంది. అందులోనూ గ్రేటర్ పరిధిలో పట్టు పెంచుకునేందుకు కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షుడి నియామకం తరువాత గ్రేటర్ ఎన్నికలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటోంది. రాజాసింగ్ రాజీనామా ఆమోదించిన పార్టీ నాయకత్వం ఇప్పుడు ఆయన ఎమ్మెల్యే పదవి పైన అనర్హత వేటు కోసం స్పీకర్ కు లేఖ రాయాలని నిర్ణయించింది. రాజాసింగ్ స్థానంలో పార్టీ ఫైర్ బ్రాండ్ ను రంగంలోకి దించుతోంది.
గ్రేటర్ హైదరాబాద్ గత ఎన్నికల్లో అనూహ్యంగా బలం పెంచుకున్న బీజేపీ ఇప్పుడు రానున్న ఎన్నికల కోసం సిద్ధం అవుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం వ్యూహాలకు ధీటుగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించింది. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల తరువాత పూర్తిగా గ్రేటర్ పైన ఫోకస్ పెట్టాలని ఆదేశించింది. ఇదే సమయంలో నగరంలో పార్టీకి కీలకంగా వ్యవహరించిన రాజాసింగ్ రాజీనామాను పార్టీ ఆమోదించింది. పార్టీ సింబల్ పైన గెలిచిన రాజాసింగ్ పైన అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు లేఖ రాసేందుకు పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. స్పీకర్ ఆమోదిస్తే జూబ్లీహిల్స్ తో పాటుగా గోషా మహల్ కు ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉంది. దీంతో గోషా మహల్ స్థానంలో బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది.

### తెరపైకి మరో హిందుత్వవాది...?

బీజేపీఅంటేనే హిందుత్వ పార్టీ అని ముద్రవున్నా తెలంగాణలో ఆ ముద్రను పదిలం చేసుకొన్న నేత రాజాసింగ్. ఇపుడు ఆయన పార్టీ వీడటంతో ఆయన హిందుత్వ అజెండాను భర్తీచేసేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించి ఓ నిర్ణయానికి వచ్చేసింది. రాజాసింగ్ పార్టీని వీడటంతో ఆయన స్థానంలో మరో నేత కు గోషామహల్ బాధ్యతలు మధవీ లతకు అప్పగించాలని పార్టీ నిర్ణయించింది. 2024 ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి పార్టీ ఏరి కోరి ఎంపీ అభ్యర్ధిగా ఖరారు చేసి ఎంఐఎం అధినేత అసద్ పై పోటీకి దింపిన మాధవీ లతకు గోషామహల్ బాధ్యతలు ఇచ్చేందుకు రంగం సిద్దమైంది. గోషామహల్ లో పార్టీ పట్టు జారకుండా మాధవీ లత వైపు మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తోంది. గోషామహల్ నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజాసింగ్ వరుసగా గెలుస్తూ వస్తున్నారు. ఆయన ఎమ్మెల్యే పదవి పైన పార్టీ కోరుకుంటున్నట్లుగా అనర్హత వేటు పడితే బీజేపీ అభ్యర్ధిగా మాధవీ లత ను బరిలోకి దింపాలని డిసైడ్ అయ్యారు. అందు కోసం ఇప్పటి నుంచే నియోజకవర్గంలో మాధవీ లతకు బాధ్యతలు కేటాయిస్తున్నారు.



మాధవీ లతను 2024 ఎన్నికల సమయంలో బీజేపీ నాయకత్వం ఏరి కోరి ఎంపిక చేసింది. విరించి ఆస్పత్రుల చైర్ పర్సన్ గా ఉన్న కొంపెల్లి మాధవీ లత హిందూ ధార్మిక కార్యక్రమాలతో పాటుగా క్లాసికల్ మ్యూజికల్ సింగర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈమె లతామా ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు.హిందుత్వం, భారతీయ సంస్కృతిపై అనర్గళంగా మాట్లాడగలరు. పాత బస్తీలో ఎవరికెలాంటి సమస్య వచ్చినా అందుబాటు లో ఉండేవారు. మాధవీ లతను ఎంఐఎం అధినేత అసద్ పైన బీజేపీ అభ్యర్థిగా పార్టీ బరిలోకి దించింది. ఆ ఎన్నికల్లో మాధవీ లతకు 323,894 ఓట్లు వచ్చాయి. గతం కంటే బీజేపీకి ఓట్లు పెరిగాయి. ఇక, ఇప్పుడు గోషామహల్ బాధ్యతలు మాధవీ లతకు ఇవ్వటం.. రాజాసింగ్ ప్రచారం లో ఉన్నట్లుగా శివసేనలో చేరితే పోటీ ఆసక్తి కరంగా మారటం ఖాయంగా కనిపిస్తోంది. ఇలాంటి నిర్ణయంతో బీజేపీ అధినాయత్వం భవిష్యత్తులో మరిన్ని అసమ్మతి స్వరాలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు సమాచారం. అసమ్మతి గళం విప్పితే ఎంతటి వారినైనా వదిలేది లేదని రాజాసింగ్ వ్యవహారంతో పార్టీలోని నేతలందరికీ సందేశం పంపాలని బీజేపీ అధినాయకత్వం భావిస్తోంది.

# సంపాదకీయం

## భేతాళ కథల్లా బిఆర్ఎస్ అవినీతి!

కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు...కారు రేసింగ్‌పై దబాయింపులు.. అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్ధతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు.. మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే... విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొదరగా ఉన్నారు.

అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈజడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ధి తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది.

దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించవచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు.

ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.

ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గించుకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

## భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

**విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేత**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

భూములకు ఉద్యోగాల కుంభకోణం లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగనుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్ పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవక లకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మం త్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్య ర్థులు లాలూ కుటుంబసభ్యులు, సన్నిహితు లకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగే షన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది.ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయా ల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థా నాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థా నం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరతగతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకో ర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీ-శ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# హామీల అమలుతో రేవంత్ సత్తా

**పథకాలను గట్టెక్కించే యత్నం.. సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం**

**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :**

ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్‌కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది.ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారా యి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి.సకాలంలో జీతాలు ఇవ్వాలి. పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్ని కల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఆవరించింది. అం దుకే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడు తున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజు కొక డ్రామాతో బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్‌రావు బలంగా నమ్మారు. అం దుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెర లేపారు.ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ.లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమ ర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అం దరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్ధతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్‌రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు.ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు.మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు.



## ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణం కేసు

- మాజీ సిఎం బఘేల్ నివాసలో ఈడి సోదాలు
- తనయుడు చైతన్య బఘేల్ అరెస్ట్

**రాయ్‌పుర్- నేటి ప్రభాత సూర్య :**

ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఇడి దూకుడు పెంచింది. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ గట్టి షాకిచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈడీ శుక్రవారం అరెస్టు చేసింది. ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. అనంతరం చైతన్యను కస్టడీలోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణం తో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ.. మద్యం సిండికేట్‌కు రూ.రెండు వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు సంస్థ.. శుక్రవారం మరోసారి తనిఖీలు చేపట్టింది. ఈ ఉదయం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ప్రాంతంలో గల బఘేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు లభించడంతో



మాజీ సీఎం నివాసంలో సోదాలు చేపట్టారు. అయితే, ఈ సమయంలో చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఆయనను అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం నుంచి బఘేల్ నివాసం వద్ద పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది మోహరించారు. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకొని ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా.. పుట్టిన రోజు నాడే చైతన్యను ఈడీ అధికారులు అరెస్టు చేయడం గమనార్హం. దీనిపై ఆయన తండ్రి భూపేశ్ స్పందించారు. 'రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు నేడు చివరి రోజు. అదానీ సంస్థ కోసం చెట్లు- కూలుస్తున్న అంశాన్ని మేం లేవనెత్తాం. వెంటనే మా ఇంటికి ఈడీని పంపించారు. నా కుమారుడి పుట్టిన రోజున మంచి బహుమతి ఇచ్చారని మాజీ సీఎం మండిపడ్డారు.

## పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

**రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**



గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటా డుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుం బానికి తాను అం డగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసంద ర్భంగా వీటిని తట్టు కునే ధైర్యం వారం దరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు.

# లోకేష్‌ను కేటీఆర్ కలిసారా?

**నేటి ప్రభాత సూర్య- తెలంగాణ పొలిటికల్ బ్యూరో:**




ఈ అనుమానాలు, చర్చలు, ప్రశ్నలు అన్ని తాజాగా రాజకీయాల్లో వెల్లువెత్తుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు ఉప్పు నిప్పులా ఉన్న బిఆర్ఎస్, టిడిపి ఇప్పుడు ఎందుకు అంత దగ్గరవుతున్నాయి. బిజెపికి దగ్గరయ్యే ప్రయత్నంలో భాగంగా టిడిపి ద్వారా బిఆర్ఎస్ ప్రయత్నాలు మొదలుపెట్టిందా ? అనే చర్చ జరుగుతోంది. నారా లోకేష్ తో కేటీఆర్ భేటీ అయిన విషయం సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా చెప్పే వరకు ఎవరికి తెలీదు. అర్ధరాత్రి రహస్యంగా హైదరాబాద్ లో నారా లోకేష్ ను కేటీఆర్ కలిశారని రేవంత్ రెడ్డి చెప్పారు. ఎందుకు కలిశారని ఆయనే పలు ప్రశ్నలు కూడా వేశారు. అయితే ప్రస్తుతం ఏపీ ఆంధ్ర మధ్య నీళ్ల లొల్లి నడవంగా కేటీఆర్ లోకేష్ భేటీ రాజకీయంగా హార్ట్ టాపిక్ గా మారింది. టిడిపిని చంద్రబాబును నిత్యం విమర్శించే కేటీఆర్ .. లోకేష్ ను కలిసారని రేవంత్ రెడ్డి చెప్పగానే రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.
రేవంత్ రెడ్డి ని కేటీఆర్ నిత్యం చంద్రబాబు శిష్యుడిగా తెలంగాణ నీళ్లను దోచిపెడుతున్నారని విమర్శిస్తూ వస్తున్నారు ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్ పై ఈ తరహా విమర్శలు చేసి కౌంటర్ చేశారు. అయితే ఈ భేటీ జరిగిందా లేదా అనేది స్పష్టంగా తెలియదు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఖండించారు. ఏపీ మంత్రి నారా లోకేష్ ను కలవలేదని స్పష్టం చేశారు. అంతేకాదు కలిస్తే తప్పేంటి అని కూడా అన్నారు. లోకేష్ తనకు తమ్ములాంటివాడని సన్నిహిత సంబంధాలు ఉన్నాయని కలిస్తే తప్పేంటి అని ప్రశ్నించారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉమ్మడి హైదరాబాద్ రాజధానిగా ఉండగా సీఎం కేసీఆర్, అప్పటి సీఎం చంద్రబాబుని ఇక్కడి నుంచి పారిపోయేలా చేశారు. పెట్టా బేడా సర్దుకొని అర్ధరాత్రి ఇక్కడి నుంచి చంద్రబాబు ఆంధ్రకి అమరావతికి వెళ్లిపోయారు. సీఎం కేసీఆర్ పదవిలో ఉన్నంతకాలం చంద్రబాబును దూరం పెట్టారు. టిడిపిని తెలంగాణలో భూస్థాపితం చేశారు. ఆ పార్టీలో ఉన్న సభ్యులందరినీ బిఆర్ఎస్ లో కలిపేసుకున్నారు. తెలంగాణలో ఎక్కడా పచ్చ జెండా కనిపించకుండా చేశారు. కానీ ఆ తర్వాత 2018 ఎన్నికలకు ముందు చంద్రబాబు బిఆర్ఎస్ తో పొత్తుకు ప్రయత్నించారు. ఈ విషయాన్ని స్వయంగా కేసీఆర్, కేటీఆర్ అనేక సార్లు మీడియా ముందు చెప్పారు. అయితే పదేళ్ల పాలన తర్వాత బిఆర్ఎస్ ను తెలంగాణ రాష్ట్ర ప్రజలు పక్కన పెట్టేసారు. ప్రస్తుతం బిఆర్ఎస్‌ను పూర్తిగా కేటీఆర్ నడిపిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయిపోయి ఉన్నారు. కెసిఆర్‌కు చంద్రబాబుతో మాట్లాడంగాని, సన్నిహిత సంబంధాలు ఉంచుకోవడం గాని నచ్చదు. కానీ కేటీఆర్ అలా కాదు అనేకసార్లు అనేక సభల్లో చంద్రబాబును ఆయన పొగిడారు. 2023 ఎన్నికల ముందు కూడా చంద్రబాబును పెద్దగా కేటీఆర్ విమర్శించింది లేదు. ఆ తర్వాత బి ఆర్ ఎస్ టిడిపి మధ్య సంబంధాలు కొనసాగాయి. కవిత లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ జైల్లో ఉన్నప్పుడు చంద్రబాబు కేంద్ర పెద్దలతో మాట్లాడి కవితను బయటికి తీసుకురావడానికి సాయపడ్డారని కూడా బయట చర్చ జరుగుతూ ఉంటుంది. కవితను బయటికి తీసుకురావడానికి చంద్రబాబుతో చర్చలకు కేటీఆర్ పూనుకున్నారని జనాల్లో టాక్. ఇవన్నీ ఈ విధంగా ఉంటే కేటీఆర్ లోకేష్ మధ్య కొన్ని వ్యాపార సంబంధాలు కూడా ఉన్నాయని చర్చ జరుగుతుంది. వీటన్నిటితోపాటు ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని లోకేష్ తో కేటీఆర్ సమావేశం అయ్యుండొచ్చు అని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే లోకేష్ తో కేటీఆర్ సమావేశం ఎందుకు అయ్యారు అనేది అస్పష్టం. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని లేవనెత్తడంపై రాజకీయంగా చర్చ జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న సమస్యలను పక్కదారి పట్టించడానికి కేటీఆర్ లోకేష్ తో భేటీ అయ్యారని ప్రచారాన్ని తెరపైకి తెచ్చారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కేటీఆర్ కూడా ఇదే ఆరోపణలు చేస్తున్నారు ప్రభుత్వంపై. కేటీఆర్ తో బేటి పై ఏపీ మంత్రి లోకేష్ మాత్రం స్పందించలేదు. అలాగే ఆ పార్టీ ఆ రాష్ట్రానికి చెందిన నేతలు ఎవరూ కూడా దీనిపై మాట్లాడలేకపోతున్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితుల దృష్ట్యా లోకేష్ కేటీఆర్ భేటీ అంశం హాట్ టాపిక్ గా మారింది.

## విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు - సింగరేణి ముందడుగు






**మందమర్రి, జూలై 18 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**
సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం, 18-07-2025న మందమర్రి ఏరియా హాస్పిటల్ వైద్య బృందం, సింగరేణి ఉన్నత పాఠశాల కళ్యాణికనిలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించింది.
ఈ ఆరోగ్య శిబిరంలో విద్యార్థుల హీమోగ్లోబిన్ స్థాయిలు, శారీరక బలహీనత వంటి అంశాలపై విస్తృత పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం, రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన ఔషధాలు మరియు విటమిన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని, ముందస్తు వైద్య జాగ్రత్తలతో నిర్వహించబడినదిగా నిర్వాహకులు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆరోగ్యంపై తీసుకుంటున్న చొరవ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వారు సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్యశ్రీతో అనాథ పిల్లలకు రక్షణ



**మంచిర్యాల, జూలై 18 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**
జిల్లాలోని అనాథ పిల్లల ఆరోగ్య రక్షణకు మరింత బలం చేకూర్చేలా జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరిస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం ఆయన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని ఆరు సంరక్షణ కేంద్రాల్లో నివసిస్తున్న 85 మంది అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశామని వెల్లడించారు. ఈ కార్డుల ద్వారా పిల్లలు రాష్ట్రంలోని ఏ కార్పొరేట్ ఆసుపత్రిలోనైనా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందగలుగుతారని చెప్పారు.అనాథ పిల్లల భవిష్యత్‌ను కాపాడటంలో ఇది ఒక కీలక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ అధికారులు, బాలల సంరక్షణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ చర్య రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని, ప్రతిఒక్క డిసెరవింగ్ బాలుడికి అవసరమైన ఆరోగ్య పరిరక్షణ అందించడమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

## మంచిర్యాల జిల్లాలో రెండు చోట్ల ఏసీబీ దాడులు

### ఇద్దరు కార్మిక శాఖ అధికారులు లంచం తీసుకుంటూ పట్టింపు



**మంచిర్యాల, జూలై 18 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**
రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంచిర్యాల జిల్లాలో ఒకే రోజున రెండు వేర్వేరు చోట్ల ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు కార్మిక శాఖ అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో పని చేస్తున్న అసిస్టెంట్ లేబర్ అధికారి రామ్మోహన్ అనే అధికారి రూ. 50,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. ఈ దాడిని డీఎస్పీ మధు నేతృత్వంలో నిర్వహించారు. విచారణ కొనసాగుతోంది.అలాగే, బెల్లంపల్లిలో ఉన్న సహాయ కార్మిక అధికారి కార్యాలయం పై కూడా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. అక్కడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్య అనే మహిళ ఓ వ్యక్తి నుండి రూ. 30,000 లంచం తీసుకుంటుండగా పట్టుబడినట్లు సమాచారం.ఈ రెండు ఘటనలపై ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేసి, పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు. ఇద్దరు అధికారుల అవినీతిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నేషనల్ పంచాయతీ అవార్డు కోసం కేశంపేటలో అధికారుల సమీక్షా సమావేశం

### యంపీడీఓ కిష్టయ్య ఆధ్వర్యంలో అన్ని శాఖలతో సమన్వయం





**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 18):**
నేషనల్ పంచాయతీ అవార్డు-2023%-%24 ప్రతిపాదనలు సిద్ధం చేయుటకు కేశంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిష్టయ్య ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో శుక్రవారం విభిన్న శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్‌కు సంబంధించి పంచాయతీరాజ్, ఐసిడిఎస్, ఇందిరా క్రాంతి పథకం, ఆరోగ్య, విద్య, రక్షణ, పౌరసరఫరా, వ్యవసాయ, మంచినీటి సరఫరా శాఖలనుండిఅవసరమైన సమాచారం పొందుటకు అధికారులకు సూచనలు అందించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీ ఆజం అలీ, వ్యవసాయ అధికారి శిరీష, ఎఈపిఅర్ నర్సింగ్ రావు, ఎఈఅర్ డబ్ల్యూ ఎస్ ప్రదీప్, ఏఎస్ఐ శ్రీనివాస్, మెడికల్ అధికారి నరసింహారెడ్డి, ఏపీవో అజీజ్, ఎఈ (ఎలక్ట్రిషన్) భగవంతు, ఐసిడిఎస్ సూ పర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందులపై అధిక ధరలు... రైతుల రోడ్డుపై ధర్నా

### కేశంపేటలో వ్యవసాయ అధికారి శిరీష జోక్యంతో శాంతించిన రైతులు






**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 18):**
కేశంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి కొందరు వ్యవసాయ దుకాణాల యజమానులు అధిక ధరలకు పురుగుల మందులు విక్రయిస్తున్నాయంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై బైఠాయించి రైతులు ధర్నాకు దిగారు.సమాచారం తెలుసుకున్న వ్యవసాయ అధికారి శిరీష, పోలీసులు అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. అనంతరం సంబంధిత దుకాణ యజమానిని మందుల అమ్మకాల వివరాలు, అకౌంట్లు, స్టాక్ మరియు ధరల పట్టిక ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని వివరంగా ప్రశ్నించారు.రైతులకు న్యాయం చేస్తామని, నాణ్యతలేని మందులు అధిక ధరలకు విక్రయించిన వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. దీనితో రైతులు వ్యవసాయ అధికారిపై నమ్మకంతో ధర్నా విరమించారు.అదే సమయంలో అధికారులు రైతులకు సూచిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా నడుచుకునే షాపులపై నేరుగా ఫిర్యాదు చేయాలని కోరారు. ఇలాంటివి మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు .

## కాసిపేట రోడ్డుపై పెరిగిన తుమ్మ చెట్లతో ప్రమాద భయం

### - తక్షణ చర్యలు కోరుతూ టీబీజీకేఎస్ విజ్ఞప్తి



**నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి, జులై 18:**
మందమర్రి ఏరియాలోని కాసిపేట-1 %డ% 2 గనులకు వెళ్లే మార్గంలో ఇరు వైపులా తుమ్మ చెట్లు విస్తృతంగా పెరిగినట్టు టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు గమనించారు. ఈ రోడ్డులో ప్రతినిత్యం వందలాది సింగరేణి కార్మికులు ప్రయాణిస్తుండగా, రోడ్డుపై అడ్డంగా కనిపించకుండా ఉండే పశువులు - ఆవులు, గేదెలు, పందుల వలన ప్రమాదాల అవకాశం ఉందని వారు తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రమాదాలు జరగగా, మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. దీనికి తోడు, రోడ్డు ఇరువైపులా వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళ మరింత ప్రమాదకరంగా మారిందని అన్నారు.ఈ నేపథ్యంలో, జి.ఎం గారిని కలిసిన టీబీజీకేఎస్ నాయకులు తక్షణ చర్యలు తీసుకుని చెట్లను తొలగించి, వీధిదీపాలనుఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:
టీబీజీకేఎస్ కాసిపేట 1 %డ% 2 యూనియన్ నాయకులు, టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ బెల్లం అశోక్,కాసిపేట-1 గని ఫిట్ కార్యదర్శి శంకర్, ఏరియా నాయకులు సొలంగి శ్రీనివాస్, మాజీ ఫిట్ కార్యదర్శులు బనోత్ తిరుపతి, బిక్షపతి, అఫ్జల్ ఉద్దీన్, దోమ్మట్టి రమేష్, తోకల రమేష్, బండారి రమేష్, మైకల్, క్రిష్ణ, యువ నాయకులు సతీష్ వర్మ, సతీష్ యాదవ్, అందే శ్రీకాంత్, సంగి రవి, రామునూరి రాజేష్, రంజిత్, రవికాంత్, ఎండీ అజీమ్, మహీందర్ తదితరులు.

## ఇంటి గోడ మీద పడి ఇద్దరు కూలీలు మృతి





**మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాతా సూర్య :ప్రతినిధి** ఇంటి గోడ మీద పడటంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బావనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.
కోటపల్లి : ఇంటి గోడ మీద పడటంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బావనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా పాత ఇంటిని కూల్చేవేసేందుకు కోటపల్లి మండలకేంద్రానికి చెందిన కూలీలు పని చేస్తున్నారు. శుక్రవారం ఇంటి కూల్చివేత పనులు చేస్తుండగా ఆ ఇంటి గోడ ఒక్కసారిగా రెడ్డి మధునయ్య, శేగం తిరుపతిల పైన పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే 108 అంబులెన్స్‌లో చెన్నూర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.కూలీపనులకువెళ్లిఇద్దరుమృతి చెందటంతో కోటపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. సంఘటన స్థలాన్ని కోటపల్లి ఎస్సై రాజేందర్ సందర్శించి వివరాలు సేకరించారు.

## పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిక్షణ కోసమే వైద్య శిబిరం

**తుర్కయంజాల్ -నేటి ప్రభాత సూర్య :**
పారిశుధ్య కార్మికులకు, మహిళ సంఘాల సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసమే ఉచితంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని తొర్రూరు వార్డు కార్యాలయంలో వంద రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు, మహిళ సంఘాల సభ్యులకు ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో కార్మికుల సేవలు మరులేనివని, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాసులు , శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్, వార్డ్ అధికారులు రాకేష్, శేఖర్, రాణి, బిల్ కలెక్టర్ లు అర్చన, మల్లేష్, నాగరాజు, జవాన్లు సుధాకర్, నాగేశ్, మురళి, అర్జున్, పాండు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కమిషనర్ రాజలింగు



**మందమర్రి, జులై 18 (ప్రభాత సూర్య ప్రతినిధి):**
పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు అన్నారు. శుక్రవారం రోజు మున్సిపాలిటీ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ లో మున్సిపల్ సిబ్బందితో కలిసి పిచ్చి మొక్కలను తొలగించడం, కాలువల్లో పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయడం వంటి పనులు చేపట్టారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, “సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న ఈ కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు పాటించాలి,” అని సూచించారు. ప్రజల భాగస్వామ్యం ఉండే వినూత్నశుభ్రతకార్యక్రమాలునిర్వహించనున్నట్లుఆయన తెలిపారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఎస్పీ నాయకులు



**మంచిర్యాల, జూలై 18 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**
మంచిర్యాల జిల్లాలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పి. చంద్రయ్యను బహుజన్ సమాజ్ పార్టీ ( డిఎస్పి ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్, గాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.నూతన బాధ్యతల్లో పి. చంద్రయ్యకు నాయకులు విజయవంతమైన పాలన కొనసాగించాలని ఆకాంక్షించారు.

## చట్టాన్ని అతిక్రమించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు

**మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాతా సూర్య :ప్రతినిధి జులై 18:**



కోటపల్లి, నీల్వాయి మండలాల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన, ఉద్దేశ్య పూర్వకంగా శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడుతాయి. అదే విధంగా అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్ రవాణా, గుడుంబా రవాణా చేయడం, గంజాయి అమ్మకం మరియు సేవించడం వంటి చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడమే గాక వారిపై పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేయబడును. అదే విదంగా చట్టాన్ని అతిక్రమించి గొడవలకు పాల్పడడం మరియు ఉదేశ్య పూర్వకంగా శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమేగాక అటువంటి ప్రవర్తన కలిగిన వారిపై రౌడీ షీట్స్ కూడా ఓపెన్ చేయబడుతాయి. కావున ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి వుంటూ పోలీస్ వారికి సహకరించాల్సిందిగా చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి, నీల్వాయి ఎస్ ఐ లు రాజేందర్, శ్యామ్ పటేల్ తెలిపారు.

## విజ్ఞాన్ స్కూల్లో ఆషాడ బోనాల ఉత్సవాలు

**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**
గన్నేరువరం మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర వెంకటేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండగ ఆషాడ బోనాలు విశిష్టతను పిల్లలు అబ్బురపరిచారని ఆషాడ మాసంలో వ్యవసాయ పనులు చల్లగా ఉండాలని గ్రామ దేవతలకు అమ్మవార్లకు బోనాలు చెల్లిస్తారని పిల్లలు వివిధ రూపాలలో వేషధారణ ధరించి తెలియజేశారు గ్రామీణ ప్రాంతంలో విజ్ఞాన్ స్కూల్ గత 20 సంవత్సరాలుగా నిర్వహణలో నవోదయ లో కూడా ముగ్గురు విద్యార్థులు సాధించడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర వెంకటేశ్వర్ ప్రిన్సిపాల్, బూర భాను చైతన్య,వాయిస్ ప్రిన్సిపాల్ లత, అకాడమిక్ అడ్వైజర్ వేముల నాందేవ్, ఉపాధ్యాయ బృందం శిరీష, శ్వేత,లాస్య, లత,రేణుక, లావణ్య, విద్యార్థులు తల్లిదండ్రులుపాల్గొన్నారు.



# కెసిఆర్ పాలనలో నిరుపేదలు కష్టాలను భవించారు

### ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ

### కాంగ్రెస్ పేదల సంక్షేమానికి కృషి చేస్తుంది



**కరీంనగర్ (గన్నేరువరం)– నేటి ప్రభాత సూర్య:** కెసిఆర్ పదేళ్ల పాలనలో నీరు పేదలు కష్టాలను అనుభవించారని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డు ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు ఆర్డీవో మహేశ్వర్, డిఎస్ఓ నరసింహారావు లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కార్డు లేని మూలంగా గత ప్రభుత్వ పాలనలో పథకాలు అందక పేద ప్రజలు నానా కష్టాలు అనుభవించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని 18 నెలల కాలంలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం తోపాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారని కొనియాడారు. నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు. నేడు పేద ప్రజలు సన్న బియ్యం తిని ఆనందంగా గడుపుతున్నారని , గత పాలనలో దొడ్డు బియ్యం దొడ్డు దారిన బ్లాక్ మార్కెట్ కు తరలి పోయేవని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జక్కని నరేందర్, ఏ ఎస్ ఓ బుచ్చిబాబు, ఆర్ ఐ లు రజనీకాంత్, రఘు , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, జువ్వాడి మన్మోహన్ రావు, మాతంగి అనిల్, చింతల శ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ

### -స్థానిక ఎన్నికల్లో స్థానికులకే ప్రాధాన్యత

### -పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 18):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్మాతకంగా చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మస్కు నరసింహ అధ్యక్షతన తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే స్థానిక ఎన్నికల్లో యాచారం మండలంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రతి గ్రామములో అభివృద్ధి పదంలో చెందుతుందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకోలేకపోయారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడం జరిగింది. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం, కరెంటు వినియోదారులకు 200 యూనిట్లు , ప్రతి పేదోడికి గూడు నిర్మించడానికి ఇంద్రమ్మ ఇండ్లు, అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు, వృద్ధులకు పింఛన్లు, 500 రూపాయలకే వంట గ్యాస్, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణం లక్షిలాంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. చారిత్రాత్మకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీలకు ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో బిల్లును ఆమోదించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పట్టణాలలో ఉండే నాయకులకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీలో అవకాశం లేదన్నారు. స్థానికులకే స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిత్యం గ్రామాలలో ప్రజా సమస్యల పైన, ప్రజల సుఖాలు కష్టాలు తెలుసుకున్న నాయకులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలని ప్రజల్లోకి తీసుకెళ్లే నాయకులని గుర్తించాలని మస్కు నరసింహ పిలుపునిచ్చారు. గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతి పరులు సమిష్టి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, బీసీసెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్, కిసాన్ సే ల్ మండల అధ్యక్షుడు లిక్కి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడల మల్లేష్, రమావత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ అధ్యక్షుడు మస్కు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాలు, షీ టీం సేవలపై అవగాహన కలిగి ఉండాలి

### టాస్క్ ఫోర్స్ ఎస్ఐ మామిడాల సురేందర్

### పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు




**కరీంనగర్ (గన్నేరువరం)– నేటి ప్రభాత సూర్య:** పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, షీ టీమ్స్ సేవల గురించి అవగాహన కలిగి ఉండాలని టాస్క్ ఫోర్స్ ఎస్సై మామిడాల సురేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, షీ టీమ్స్ సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ సోషల్ మీడియా మాధ్యమాలలో గుర్తుతెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం తగదని, గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదని సూచించారు. బాలికలు ఎవరైనా వేధింపులకు గురి చేస్తే షీ టీం ను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని షి టీం యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ నియోజకవర్గం పర్యటనలో పాల్గొన్న ముఖ్యమంత్రి




### కొల్లాపూర్ నియోజకవర్గంలోనీ పెంట్లవెల్లి మండలం జటప్రోల్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ అల్వాల దర్శన్ గౌడ్ (జులై 18):** నాగర్ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గంలోనీ పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపనతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి అండగా ఉంటామని, ఆ దిశగా కొల్లాపూర్‌కు అవసరమైన సహాయ కార్యక్రమాలు చేపడతామని సీఎం హామీ ఇచ్చారు.కొల్లాపూర్ అభివృద్ధిపై మంత్రి దామోదర రాజ నర్సింహాతో సమీక్షించాక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన శాసన సభ్యులు,కార్పొరేషన్ చైర్మన్ లు, ఎంపీ మల్లు రవి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం సమీపంలోని ఈగల పెంట, దోమల పెంట పేర్లు మార్పు

**తెలంగాణ బ్యూరో– నేటి ప్రభాత సూర్య** శ్రీశైలం సమీపంలోని ఈగల పెంట, దోమల పెంట గ్రామాల పేర్లు మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈగల పెంటను 'కృష్ణ గిరి', దోమల పెంటను 'బ్రహ్మగిరి'గా మార్చింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు కొత్త పేర్లతో మార్చాలని అధికారులు ఆదేశించారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు





**పీర్జాదిగూడ –నేటి ప్రభాత సూర్య :** సీజనల్ వ్యాధులపై పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కమిషనర్ అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు సూచించారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి చెత్త సేకరణ, చెత్తను వేరుచేయు విధానం, వీధికుక్కల నియంత్రణ కార్యక్రమ ములపై అవగాహన కల్పించారు.వివిధ కాలనీలలో రోడ్డుకి రువైపుల గల పొదలను, పిచ్చి మొక్కలను శుభ్రపరిచారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు మైక్లో ప్రకటనలు చేయుట, ఇంటింటిక కరపత్రాలు పంపిణీ చేయుట, దోమల నియంత్రణ కోసం పీర్జాదిగూడ చెరువలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగిదని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై "స్వచ్ఛ పీర్జాదిగూడ"కు కలసి రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి. సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళికృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావాలి

### దిశ చైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**రంగారెడ్డి –నేటి ప్రభాత సూర్య :** దిశ అంటే ఒక మార్గం, అభివృద్ధి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేలా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, దిశ చైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయితీ రాజ్, శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై, జాతీయ రహదారులు, గృహ నిర్మాణ శాఖ, మార్కెటింగ్, అటవీ, ఇరిగేషన్, ఆర్అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పథకాలు అమలుపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఎంపీ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి ప్రయోజనాలు, ఎంత సబ్సిడీ అందుతుందనేది ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు తెలుసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై గ్రామాలు, మండల, పట్టణ కేంద్రాల్లో సభల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో మష్రూమ్ (పుట్టగొడుగుల) పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, అదే విధంగా గాలివానకు జిల్లాలో ధ్వంసమైన జిల్లాలో పాలీహౌస్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులకు తెలిపారు.
అంగన్వాడీలు, పాఠశాలల్లో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని, గుడ్డుతో పాటు సోయామిల్క్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి ఎంపీ సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని చెరువుల్లో ఆంధ్రా, ఇతర రాష్ట్రాల నుంచి దళారీలు వచ్చి సొసైటీలను లీజుకు తీసుకుని చేపలు పట్టడంతో దళారులకు లాభం చేకూరుతుందని అన్నారు. బ్యాంకు రుణాల విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలనిఎంపీబ్యాంకర్లను ఆదేశించారు. ముద్ర, విశ్వకర్మ పథకాలతో పాటు చిరు వ్యాపారస్తులు ఆర్థి కంగా అభివృద్ధికి చెందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సత్వ రమే రుణాలు అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీ ఆదేశిం చారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన, ఇతర రహదా రులను పూర్తి చేయాలని, చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెం టనే చేపట్టాలని ఎంపీ సంబంధిత శాఖల అధికారులకు తెలి పారు. అనంతరం చేవెళ్ల, రాజేంద్రనగర్ ప్రాంత రైతుల కోసం మిల్క్ సెంటర్ ఏర్పాటు




చేయాలని దిశ కమిటీ సభ్యులు ఎంపీకి విన్నవించారు.
జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో పశు సంవర్ధక శాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని దిశా కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తేగా, ఆయన స్పందిస్తూ గోపాలమిత్ర పథకంలో భాగంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పశువులకు సత్వరమే వైద్య సేవలు, సలహాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ఎంపీ, కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పరోపకారం ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

### ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు

**నేటి ప్రభాత సూర్య :** ప్రతి ఒక్కరిలో పరోపకారం ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి మురు ముత్యాల నాయుడు అన్నారు. చీడికాడ శాఖ గ్రంథాలయానికి చీడికాడ గ్రామానికి చెందిన ముర్రు ఈశ్వరరావు సొంత నిధులతో సమకూర్చిన 20 కుర్చీలను, పుస్తకాలను శుక్రవారం ఆయన చేతుల మీదుగా గ్రం ధాలయ అధికారిని జోగేశ్వరికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రం థాలయాలు విద్యాబాండా గారాలని, పాఠశాలలో విద్య నేర్చుకోవడంతో పాటు గ్రంథాలయానికి వచ్చే విజ్ఞానాన్ని నేర్చుకోవాల్సిన అవసరం చిన్నారులపై ఉందన్నారు. నాడు ప్రతి ఒక్కరు గ్రంథాలయాలపై ఆధారపడి ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. అదేవిధంగా ఇదే గ్రంథాలయంలో విజ్ఞానాన్ని, ఉంది నేడు ఉన్నత స్థాయి ఉద్యోగం చేస్తు న్నాము ఈశ్వరరావు అదే గ్రంథాలయానికి తన వంతు సహకారంగా కుర్చీలు అందించడం అభినందనీయమ న్నారు. ఆయన బాటలోనే ప్రతి ఒక్కరూ నడిచి ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ సతీష్ మా ట్లాడుతూ గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయో గపడతాయని వారంలో కనీసం రెండు రోజులైనా గ్రంథా లయానికి వెళ్లి విజ్ఞానమంతమైన పుస్తకాలను చదవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాను కూడా గ్రంథాలయానికి వెళ్లి చదువుకున్న వాడిని నేడు ఈ స్థాయికి రావడానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడిందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియో గపర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైసీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు పరవాడ మహేష్, టిడిపి నేత యర్రా అప్పారావు, ప్రసాద్ మాస్టర్, గ్రంథాలయాధికారిని జోగేశ్వరి, గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు జనసేన నేతలు జీవీ మూర్తి, నగేష్, తో పాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# బురదగూడెంలో దొంగతనం.. ఆరు తులాల బంగారు ఆభరణాలు అపహరణ

**మందమర్రి, జూలై 18 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** మందమర్రి పట్టణంలోని బురదగూడెం ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని దొంగలు చొరబడి సుమారు ఆరు తులాల బంగారు ఆభరణాలు అపహరించిన ఘటన కలకలం రేపుతోంది.
వివరాలలోకి వెళ్తే బురదగూడెంకు చెందిన సింగరేణి ఉద్యోగి దుర్గం రాజ్‌కుమార్ (36), తన తండ్రి పోశం మరియు కుటుంబ సభ్యులతో కలిసి జూలై 16వ తేదీన బంధువుల ఊరికి వెళ్లారు. ఆ సమయంలో ఇంటికి తాళం వేసారు. జూలై 18వ తేదీ ఉదయం తిరిగి వచ్చి చూడగా, తాళాలు పగులగొట్టబడినట్లు గుర్తించారు. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి, బీరువా తెరిచి, అందులో దాచిన ఆరు తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు.
బాధితుడు అందించిన ఫిర్యాదు మేరకు మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీ ఎన్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విషయం తెలిసిన వెంటనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

**నేరస్థుల కోసం దర్యాప్తు వేగవంతం**

నేరస్థులను గుర్తించేందుకు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ను సంఘటన స్థలానికి రప్పించి ఆధారాలు సేకరించారు. "నిందితుల పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. త్వరలోనే దొంగలను పట్టుకుంటాం," అని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధీమా వ్యక్తం చేశారు.
పోలీసుల సూచనలు: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
పండుగల సమయంలో దొంగతనాలు పెరిగే అవకాశాలు



ఉన్నందున, మందమర్రి పోలీసులు ప్రజలకు కింది జాగ్రత్తల సూచనలు చేశారు.
ఊరికి వెళ్లే ముందు సమాచారం – మీ గమ్యం గురించి పక్కింటివారికి లేదా పోలీసులకు తెలియజేయండి.. విలువైన వస్తువుల భద్రత బంగారం, నగదు వంటివి ఇంట్లో ఉంచవద్దు. బ్యాంకు లాకర్‌లో భద్రపరచండి.తలుపులు తాళాల భద్రత గట్టి తాళాలు వాడండి. బయట లైట్లు వెలిగించి ఉంచండి. అపరిచితుల పట్ల జాగ్రత్త అనుమానాస్పదులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వండి.సోషల్ మీడియా జాగ్రత్తలు %–



% ప్రయాణాలు, ఖాళీ ఇల్లు వంటి విషయాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు.సీసీ కెమెరాలు ఏర్పాటు %–% సాధ్యమైన ఇంటి వద్ద కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

# టాలీవుడ్‌కు బిగ్ షాక్.. మరో ప్రముఖ నటుడు మృతి



టాలీవుడ్ ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ (53)మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూశుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు.

గత తొమ్మిది నెలలుగా రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బతినడంతో డయాలసిస్ చేయించుకుంటూ చికిత్స పొందుతున్న ఫిష్ వెంకట్ ఆరోగ్యం ఇటీవల విషమించడంతో వెంటిలేటర్పై ఉంచినప్పటికీ వైద్యుల ప్రయత్నాలు ఫలించలేదు. కిడ్నీ మార్పిడి అవసరమని వైద్యులు సూచించగా, దానికి సుమారు రూ. 50 లక్షల వ్యయం కావాల్సి ఉండడంతో కుటుంబం ఆర్థిక సహాయం కోరినట్లు ఆయన కుమార్తె స్రవంతి వెల్లడించారు. కొంతమంది సహాయహస్తం చాస్తినా, సరైన దాత లభించకపోవడం విషాదకరంగా మారింది.

ఫిష్ వెంకట్ (వెంకట్ రాజ్) తెలుగువారి హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. హైదరాబాద్ లో జన్మించిన ఆయన 2000వ దశకంలో 'ఖుషి' సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. అనంతరం 'ఆది', 'బన్నీ', 'అదుర్స్', 'గబ్బర్ సింగ్', 'డీజే టిల్లు' తదితర చిత్రాల్లో ఆయన నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ యాసలో ముచ్చటగా మాట్లాడే విధానం, విశిష్టమైన హాస్య ధోరణి ఆయనకు ప్రత్యేక గుర్తింపునిచ్చాయి.కేవలం కామెడీ పాత్రలకే కాదు, చిన్నపాటి విలన్ పాత్రల్లోనూ తనదైన ముద్రవేశారు. ఇటీవల ఆయన నటించిన 'స్లమ్ డాగ్ హస్బెండ్', 'నరకాసుర', 'కాఫీ విత్ ఎ కిల్లర్' వంటి చిత్రాలు ప్రేక్షకాదరణ పొందాయి. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, అబిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# గాయపడిన మాజీ చైర్పర్సన్‌ను పరామర్శించిన చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి

(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):

తాండూర్ లో ప్రమాదవశాత్తు గాయపడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ సతీమణి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సునీత ను తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం ఆమె నివాసానికి మహేందర్ రెడ్డి వెళ్లి ప్రమాద వివరాలను తెలుసుకొని, ఆమె ఆరోగ్య పరిస్థితి ఆరా తీశారు. అదేవిధంగా బాలాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ నేత యలాల్ మాజీ ఎంపీపీ రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు సతీమణి కరణం సంధ్య ని మహేందర్ రెడ్డి పలకరించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మంచి వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, సీనియర్ నాయకులు గడ్డలి రవీందర్,అబ్దుల్ ఖవి,మాజీ ఎంపీటీసీ యాలేటి శ్రీనివాస్,భగవాన్,లేబర్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పునీత్ కుమార్,అగ్గనూరు సంకేత్,శివానంద్ మడపతి, ఆనంద్ గౌడ్, కాంతు, ఆదాం ఖాన్, తదితరులు ఉన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):

వేములవాడ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి సంఘ భవనంలో శుక్రవారం రోజున డాక్టర్ దివ్యశ్రీ అధ్యక్షతన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా మొత్తం 106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 14 మంది నుండి తెమడ శాంపిళ్లు సేకరించారు అలాగే 11 మందిని ఛాతీ ఎక్స్‌రే కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి పంపించగా వారికి అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు ప్రవచిని ఆరోగ్య పర్యవేక్షకులు గంగం రాజు ఝాన్సీ మని టీబీ సూపర్వైజర్ గంగాధర్ ఏఎన్ఎంలు ప్రభావతి సృజనతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైక్ దొంగతనం చేసిన నిందితునికి జైలు శిక్ష జరిమానా విధింపు

## నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):

4వ తేదీ నవంబర్ 2024 నాడు మక్కల బాబు తండ్రి ఎల్లయ్య, రాంపూర్ గ్రామం, లింగంపేట్ మండలానికి చెందిన వారు, తమ బంధువుల ఆరోగ్యం బాగాలేదని ఎల్లారెడ్డిలోని నాగేశ్వరరావు హాస్పిటల్‌కు వచ్చారు. హాస్పిటల్ దగ్గర తన బైకు హీరో గ్లామర్ టి ఎస్ 17 ఇ 8734ను పార్కింగ్ చేసి, హాస్పిటల్‌లో ఉన్న బంధువులను పరామర్శించి తిరిగి వచ్చేసరికి, బైకు కనిపించలేదు.

చుట్టుపక్కల ఎంతో వెతికినా బైకు దొరకకపోవడంతో, తేదీ 07.11.2024 న ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించిన ఎలాం టి ఆధారాలు లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించగ వచ్చిన ఆధారాల ద్వారా మరియు పాత నేరస్తుల కదలికల ద్వారా చావన్ సుభాష్ తండ్రి గోపాల్ వయసు 31 సం, అనే వ్యక్తిని నేరస్థునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది.

ఇట్టి విషయములో నేరస్తుడిపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని ఎల్లారెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యం. సుష్మ ని%శీ%దితునికి 8 నెలల జైలు శిక్ష మరియు 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీస్ తరఫున వాదన వినిపించిన పిపి రామకృష్ణ, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన ఎల్లారెడ్డి ఎస్ హెచ్ ఓ మహేష్ ని, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సి డి ఓ వెంకటరమణ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి

(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):



కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరులో తులసి గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన 3593 స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉత్పత్తులను సందర్శించి,14 కోట్ల 79 లక్షల 36 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మహిళలు సంఘాల ద్వారా రుణాలు తీసుకోని వ్యాపారాలలో రాణించాలని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి తోటి వారకి ఉపాధి కల్పించాలని అన్నారు.సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటు రాష్ట్రం, దేశం కూడా పురోగతి సాధిస్తుందన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళ పేరిట మంజూరు చేస్తున్నామని వివరించారు. ఒకనాడు అదానీ, అంబానీ, డబ్బున్నవారు పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసే వారని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఏదైనా చేయాలని కొత్తగా ఆలోచించి, మహిళలకు నూతన పెట్రోల్ బంకులు, వరి ధాన్యం కొనుగోలు, రైస్ మీల్స్ ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, శిల్ప కళా వేదికలో దుకాణాల ఏర్పాటు, బ్యాంకు లింకేజ్ ద్వారా స్వయం ఉపాధి, వడ్డీ లేని రుణాలు, సోలార్, మహిళ శక్తి క్యాటిన్లు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. రాజకీయాల్లో, వ్యాపారాల్లో మహిళలు రాణించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వం 10 ఏళ్లలో వడ్డీలేని రుణాలే ఇవ్వలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాస్,మెప్మా పీడీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు ధార సింగ్, కరుణ అజయ్ ప్రసాద్, వేణుగోపాల్, అంజయ్య, జానకి, సంతోష, ప్రభాకర్ గౌడ్, అజయ్ ప్రసాద్, అబ్బి లాల, మాదవి, డ్వాక్రా సంఘాలమహిళలు,అధికారులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస వనభోజనాలు ఘనంగా నిర్వహణ

## కొబ్బరికాయ కొట్టి బస్సు ప్రారంభించిన పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌటపల్లి వెంకటేష్..

(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని వనభోజన కార్యక్రమం వైభవంగా జరిగింది అసోసియేషన్ అధ్యక్షుడు చౌటపల్లి వెంకటేష్ నేతృత్వంలో యజమానులు నిర్మల్ జిల్లా అడెల్లి పోచమ్మ ఆలయం వద్దకు బస్సులో బయలుదేరారు ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అధ్యక్షుడు కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛమైన వాతావరణంలో ఆటపాటలతో ఆనందంగా వనభోజనాలు సాగించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ సెల్ పాయింట్ యజమానుల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం అని రోజు తీవ్ర ఒత్తిడితో ఉన్న మనస్సుకు మానసిక ఉల్లాసం ప్రశాంతత కోసం ప్రతియేటా నిర్వాహకుల సహకారంతో వనభోజనాలు నిర్వహిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ సెల్ పాయింట్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 25న కురుమ సంఘం మండల కమిటీ ఎన్నికలు

## సంఘంలోని నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు

## పూర్వ జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య

(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో శుక్రవారం పూర్వ జిల్లా కురుమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పూర్వ జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కురుమ సంఘం కమిటీ యొక్క కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో కొత్త జిల్లా కార్యవర్గం మరియు మండల కమిటీలను ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా వేములవాడ రూరల్ మండలం మరియు వేములవాడ పట్టణ సంఘాలకు చెందిన క్రియాశీల సభ్యత్వ నమోదు మరియు మండల కమిటీ ఎన్నికలు ఈనెల జూలై 25 శుక్రవారం రోజున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల కమిటీల అభ్యున్నతికి సంఘ పరిపాలన బలోపేతానికి ఈ ఎన్నికలు కీలకమని చెప్పారు.

ఈ సమావేశంలో కురుమ సంఘానికి చెందిన ప్రముఖులు నాగం కుమార్ గుంటి శంకర్ జక్కుల తిరుపతి ఏనుగుల శ్రీనివాస్ మ్యకల గణేష్ చిమ్మల్ల మల్లేశం ఓల్లెం నాగరాజు కిషన్ ముత్త మహేష్ రాజు రవి తదితరులు పాల్గొన్నారు. వారు ఎన్నికల ప్రక్రియపై తమ సంపూర్ణ మద్దతు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏనుగుల కనకయ్య రెండు మండలాలకు చెందిన కురుమ సంఘ నాయకులు సభ్యులు మరియు కులాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# స్థానిక ఎన్నికలకు నాయకులు సిద్ధంగా ఉండాలి

## ఎన్నికల సన్నాహక ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):



రాబోయే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ స్థానాల్లో విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని తన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందన్నారు హడావిడిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోసారి దొంగనాటకానికి తెర లేపారని అన్నారు అసెంబ్లీ తీర్మానం చేసిన తరువాత ఆర్డినెన్స్ చేసిన చెల్లెధని మేధావులు చెబుతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ పేరిట కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తో మాట్లాడించారాని. హామీనే మర్చిపోయారని విమర్శించారు. సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికలు వేరువేరుగా పెట్టిన ఒకేసారి పెట్టిన పెట్టిన ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. నాయకులు గ్రామాల వారిగా మండలాల వారిగా కార్యకర్తలను సమాయత్వం చేయాలని సూచించారు. ఎన్నికల్లో కళ్యాణ లక్ష్మికి వెళ్ళాలి లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం పెన్షన్ 4000 రూపాయలకు పెంచి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మర్చిపోయారని విమర్శించారు. ఇది ప్రజలకు వివరించి సమయత్వం చేయాలన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న స్థానిక ఎన్నికల నిర్వహించడం లేదని కోర్టు మొట్టికాయ వేస్తే ఎన్నికలు హడావిడిగా నిర్ణయించడానికి ప్రభుత్వం సమయత్త అయ్యిందని విమర్శించారు.



# ఘనంగా సాయిపూర్‌లో బోనాల జాతర





## - బోనమెత్తిన మహిళా నేతలు

(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):

తాండూరు పట్టణంలోని సాయిపూర్ లోబోనాలజాతర ఘనంగా నిర్వహించారు. సాయిపూర్‌లోని కట్టమైసమ్మ ,ఈశ్వరమ్మ దేవతలకు బోనాల ఊరేగింపు చేపట్టారు. జాతర ఉత్సవాలలో మహిళా నేతలు బోనమెత్తారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్పర్సన్ దీపా నర్సిములు, మాజీ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి తోపాటు సాయి పూర్ మహిళలు బోనాల ఊరేగింపు చేపట్టారు. పార్టీ ల తరతమ్యం లేకుండా అందరూ కలిసి బోనాల జాతర నిర్వహించారు. బోతు రాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో యూవకులు స్టేప్పులేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల నర్సింలు, కాంగ్రెస్ నేతలు వేణుగోపాల్, బంటు మల్లప్ప, హిందూర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు





(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):

రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ జోన్ పరిధిలోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి లో నాగార్జునసాగర్ హైవే సాగర్ కాంప్లెక్స్ వద్ద వనస్థలిపురం సిఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు 306 వాహనాలు తనిఖీ చేసి, సుమారు 25 వాహనాలకు రూ. 10000/- చల్లాన్లు విధించడం జరిగిందని, అనుమానిత వ్యక్తుల నుంచి వేలిముద్రలు పాపిలన్ పరికరం ద్వారా చెక్ చేయడం జరిగిందని సిఐ తెలిపారు.అదేవిధంగా వనస్థలిపురం ఏరియా లోని పలు లాడ్జి లను క్రైమ్ ఇన్స్పెక్టర్ రాజేష్ సిబ్బందితో కలిసి తనిఖీ చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ తెలిపారు.

# బీసీ సంఘం నుండి వట్లంగారి దత్తు,నిఖిల్ గౌడ్ తొలగింపు



(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):

సాప శివరాములు,నీల నాగరాజు బీసీ సంక్షేమ, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,కుంబాల లక్ష్మణ్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మారోజు మోహణాచారి జిల్లా సలహాదారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాన్సువాడ మండల కేంద్రానికి చెందిన వట్లంగారి దత్తు,నిఖిల్ గౌడ్ అనే వ్యక్తులు బీసీ సంఘం పేరుతో జిల్లాలోని పాఠశాలలు,కాలేజీలు,హాస్టల్ మరియు ఇతర వాణిజ్య సంస్థల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు తెలిసిందని,వారు గత 10 సంవత్సరాల్లో ఎప్పుడూ బీసీ సంఘం కార్యక్రమంలో పాల్గొనలేదని తెలిపారు.కేవలం వసూల్లే లక్ష్యంగా తిరుగుతున్న వారికి బీసీ సంఘానికి ఎలాంటి సంబంధం లేదు.ఎక్కడైనా బీసీ సంఘం పేరు చెప్పి వసూళ్లకు పాల్పడితే తమకి సమాచారం ఇవ్వాలని,లేదా పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేయాలని కోరుతున్నాం. త్వరలోనే బాన్సువాడ,ఎల్లారెడ్డి లో బీసీ విద్యార్థి,యువజన,సంక్షేమ సంఘాల పాత కమిటీలు రద్దు చేస్తున్నామని ఎవరైన సంఘం లో నిజాయితీగా చేసే వాళ్ళు ఉంటే సంప్రదించగలరని కోరారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784


# క్రీడారంగం

## రెజ్లింగ్‌లో భారత్‌కు స్వర్ణం!



పోలీయాక్ ఇమ్రే-వర్గా జానోస్ మెమోరియల్ 2025 రెజ్లింగ్ టోర్నీలో భారత రెజ్లర్ సుజీత్ కల్కల్ స్వర్ణ పతకం సాధించాడు. హంగేరీలోని బుడాపెస్ట్ వేదికగా గురువారం జరిగిన 65 కేజీల పురుషుల ఫ్రైస్టైల్ ఫైనల్లో సుజీత్ కల్కల్ 5-1 తేడాతో రహీమ్‌జాదేను ఓడించాడు. ఈ ఏడాది జరిగిన రెజ్లింగ్ ర్యాకింగ్ సిరీస్‌ల్లో భారత్‌కు ఇదే తొలి స్వర్ణం కావడం విశేషం. అమ్మాన్, మంగోలియా వేదికగా జరిగిన రెజ్లింగ్ టోర్నీల్లో భారత రెజ్లర్లు పతకాలు సాధించకుండానే వెనుదిరిగారు. ఫైనల్లో సుజీత్ ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించాడు. తొలి పిరియడ్‌లోనే ఒక యాక్టివిటీ పాయింట్ సాధించిన సుజీత్.. రెండో పిరియడ్ పూర్తయ్యేసరికి రెండు యాక్టీవిటీ పాయింట్స్‌తో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. ఆఖరి వరకు ఇదే జోరును కొనసాగించి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ టోర్నీలో సుజీత్ తొలి రౌండ్‌లో 11-0 తేడాతో పారిస్ 2024 ఒలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్ అల్బేనియా రెజ్లర్ ఇస్లాం దుదాయేవ్‌ను ఓడించాడు. క్వార్టర్ ఫైనల్లో యూరోపియన్ రెజ్లర్, సిల్వర్ మెడలిస్ట్ ఖమ్జాత్ అర్సామెర్జ్యుయెవ్‌ను చిత్తు చేశాడు. సెమీఫైనల్లో ఆర్మేనియాకు చెందిన వాజ్‌జెన్‌ను 6-1 తేడాతో ఓడించాడు.ఇదే టోర్నీలో పురుషుల 57 కిలోల విభాగంలో భారత్‌కు మరో పతకం దక్కింది. కాంస్య పోరులో భారత రెజ్లర్ రాహుల్ 4-0తో జర్మనీకి చెందిన నిక్లాస్ స్టెచెలేపై విజయం సాధించి బ్రాంజ్ దక్కించుకున్నాడు.

## సంపదను సృష్టించడంలో రారాజు బీసీసీఐ



క్రికెట్ రిచెస్ట్ క్రికెట్ బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) చరిత్ర సృష్టించింది. సంపదను సృష్టించడంలో మరోసారి రారాజుగా నిలిచింది. క్రికెట్ పెద్దన్నగా ప్రపంచాన్ని శాసిస్తున్న బీసీసీఐ.. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ. 9,741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో సగం కంటే ఎక్కువ ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) ద్వారానే రావడం గమనార్హం. ప్రస్తుతం బీసీసీఐ వద్ద సుమారు రూ. 30 వేల కోట్లు సేవింగ్స్‌గా ఉండగా.. వీటి మిత్తి(వడ్డీ) ద్వారానే ఏడాదికి బోర్డు ఖాతాలో రూ. 1000 కోట్లు జమవుతున్నాయి. ప్రస్తుతం ఈ లెక్కలు క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాయి. బీసీసీఐకి ఐపీఎల్ బంగారు బాతుగా మారింది. బోర్డు ఆర్జించిన వార్షిక ఆదాయంలో ఐపీఎల్ వాటా 59 శాతంగా ఉంది. ఈ క్యాష్ రిచ్ లీగ్ ద్వారానే రూ. 5,761 కోట్లు బోర్డు ఖాతాలో చేరాయి. 2007లో ప్రారంభమైన ఐపీఎల్..బీసీసీఐ తలరాతను పూర్తిగా మార్చేసింది. కేవలం ప్యూయర్ షిప్, ప్రతిభ కలిగిన ఆటగాళ్లను వెలికి తీయడమే కాకుండా ఆర్థికంగా బోర్డుకు కీలకంగా మారింది. ఈ టోర్నీ మీడియా హక్కుల ద్వారానే బీసీసీఐ కోట్ల రూపాయాలను ఆర్జిస్తోంది. ప్రతిభ కలిగిన దేశవాళీ ఆటగాళ్లకు కూడా ఐపీఎల్ ఓ వేదికగా మారింది. సీజన్ సీజన్‌కు మరింత అభివృద్ధి చెందుతూ బ్రాడ్‌కాస్టర్స్, స్పాన్సర్స్ నుంచి డిమాండ్‌ను సొంతం చేసుకుంటుంది. పీఎల్ కానీ మీడియా హక్కుల ద్వారా బోర్డు అదనంగా రూ. 361 కోట్లను ఆర్జించింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ ద్వారా బోర్డుకు రూ. 378 కోట్లు వచ్చాయి. రూ. 30వేల కోట్ల సేవింగ్స్ నుంచి దాదాపు రూ. 1000 కోట్ల వడ్డీ వచ్చింది. ఏడాది ఏడాదికి బీసీసీఐ ఆదాయం పెరుగుతుందే తప్పా తగ్గడం లేదు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,360 కోట్లు ఆర్జించిన బీసీసీఐ.. 2022-23లో రూ. 6820 కోట్లను రాబట్టింది. ఇప్పుడు ఏకంగా రూ.9,741.7 కోట్లను ఆర్జించింది. గత రెండేళ్లలో బీసీసీఐ ఆదాయం రూ.5 వేల కోట్లు పెరిగింది. ఐపీఎల్ మీడియా రైట్స్, కమర్షియల్ ఒప్పందాలతోనే ఈ పురోగతి సాధ్యమైంది.

## ఇషాన్ కిషన్‌కు సన్‌రైజర్స్ గుడ్ బై?




ఐపీఎల్ 2025 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్‌కమింగ్ సీజన్‌పై ఫోకస్ పెట్టింది. టైటిలే లక్ష్యంగా జట్టును తయారు చేస్తోంది. ఇప్పటికే కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. జట్టు ప్రక్షాళనపై కూడా ఫోకస్ పెట్టింది. జట్టులో కొనసాగించే ఆటగాళ్లతో పాటు రిలీజ్ చేసే ఆటగాళ్ల జాబితాను రూపొందిస్తోంది. రిటెన్షన్ ప్రక్రియకు ముందే ట్రేడింగ్ విండో ద్వారా ఆటగాళ్లను మార్చుకునే వెసులు బాటు కూడా పరిశీలిస్తోంది. ట్రేడింగ్ విండో ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను జట్టులోకి తెచ్చుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో పలు కథనాలు వచ్చాయి. వెంకటేష్ అయ్యర్‌కు బదులు ఇషాన్ కిషన్‌ను ఇచ్చేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు వెంకటేశ్ అయ్యర్‌ను వదులుకునేందుకు కేకేఆర్ ట్రేడింగ్ విండో ఓపెన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్.. రూ. 23.75 కోట్ల భారీ దరకు కొనుగోలు చేసింది. కానీ అతను దారుణంగా విఫలమయ్యాడు. 20 పరుగుల సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ ఉంది.

## మాంచెస్టర్ టెస్ట్ నుంచి పంత్‌ను తప్పించండి

### మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు



భారత్ - ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌కు ముందు భారత వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ గాయంపై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశారు. పంత్ లార్డ్స్ టెస్ట్ సందర్భంగా వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు వేలికి గాయమైంది. ఈ గాయంతోనే అతను రెండు ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసినప్పటికీ, కీపింగ్ బాధ్యతలను ధ్రువ్ జురెల్ నిర్వర్తించాడు.ఈ నేపథ్యంలో, మాంచెస్టర్ టెస్ట్‌లో పంత్‌ను ప్రత్యేక బ్యాట్స్‌మెన్‌గా ఆడించాలా వద్దా అనే విషయంపై చర్చ జరుగుతోంది. ఈ విషయంపై రవిశాస్త్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. “పంత్ కీపింగ్ చేయలేకపోతే, అతను ప్రత్యేక బ్యాట్స్‌మెన్‌గా ఆడకూడదు. ఎందుకంటే అతను ఫీల్డింగ్ చేయాల్సి వస్తుంది. ఒకవేళ అతను ఫీల్డింగ్ చేస్తే, అది గాయాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది” అని శాస్త్రి ఐసీసీ రివ్యూలో పేర్కొన్నారు.




నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# సినిమా

## సప్త లోకాలను దాటుకుంటూ పోయాం

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?‘ అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు.



## సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి

తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మినన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

## రామయణంలో సీతగా సాయిపల్లవి



భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు- వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టె-క్నాలజీతో తెర పైకి తీసుకురాబోతున్నారు మేకర్స్. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, టెక్నికల్ టీమ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.